# ఋషి - తపస్సు



డా॥ ప్రతాపదక్షిణా మూర్తి దీక్షితులు

నిర్గుణమయిన వాడి 'సంశోధ్య' అని చెప్పింది. సంశోధ్య అంటే నీవు శోధించు అని మానవునికి ప్రబోధించింది. ఎక్కడుంటే నీవు శోధించు అనే ప్రశ్నార్థకం వచ్చిందో అప్పుడు శోధించడం మొదలు పెట్టాడు. ప్రకృతి ఏమిటి ? ఇది ఎక్కడి నుండి వచ్చింది ? ఎలా వచ్చింది ? దాన్నిపైన శోధన చేస్తూ వేదమనే ఆధారంతో సంశోధన మొదలు పెట్టాడు. ఈ సంశోధనానికి కొన్ని నియమాలు అవసరమనిపించింది మానవునికి ఆ కొన్ని నియమాలు ఏంటని దానిని కూడా విచారం చేసాడు. అప్పుడు నియంత్రత్వం కావాలి. ఏమిదాన్నిపైన నియంత్రత్వం అంటే బుద్ధి, జ్ఞానం, తరువాత మనసు, ఈ మూడింటిపైన నియంత్రత్వం చేస్తే ఎలా ఉంటుందని ఆలోచనచేసి, దానిని వేదం ద్వారా తెలుసుకున్నాడు. వేదం ద్వారా తెలుసుకుని మానవ శరీరంలో ఉండే అన్నీగూడా ఏవి ధాతువులద్వారా ఏవి విధాయకంగా శరీర నిర్మాణం అయిందో మొత్తం అన్నీ గూడా అధ్యయనం చేసాడు.

అధ్యయనం చేసిన తరువాత ఆ మనిషికి ఏమనిపించిందంటే వీటి ముందుకు వెళ్ళేముందు నియంత్రత్వం సాధించాలి. అప్పుడు ఆ నియంత్రత్వానికి ప్రయత్నించాడు. ఆ ప్రయత్నమే ఋషి అని అర్థం. ఆ ప్రయత్న పురుషుడే ఋషి. ఆ ప్రయత్నం చేసినటువంటివాడు ఋషిగా ఖ్యాతి పొందాడు. ప్రతి వేదంలోని రిచను ఇంగిత జ్ఞానం ద్వారా దాన్ని అవగాహన చేసుకునేటువంటి వాడని అర్థం ఋషి అంటే. అసలు ఋషి అంటే అర్థం ఏమిటనగా వేదంలో ఉన్నటువంటి ప్రతి రిచను అతడే అర్థం చేసుకునేటువంటి సమర్థత సంపాదించు కునేవాడే ఋషి. అందుకనే ఆయన పేరు ఋషిగా పిలవబడింది. అక్కడ ప్రారంభమైంది ప్రకృతిలోని సంశోధన. అప్పుడు వీటిపైన నియంత్రత్వం ఉండాలంటే మొత్తం శరీరమంతా నియంత్రత్వం కావాలి. అయితేగాని ఆ నియంత్రణ రాదు. దానికి ఏం చేయాలని ఆయన ఆలోచించినప్పుడు నిర్గుణమయిన ధర్మ నిమిత్తంలో 'తప' అనే శబ్దం వచ్చింది. 'తప' అంటే ఏంటని చాలా దిగులులో పడ్డాడు ఆ మానవుడు. 'తప' అది ఏంటి? అని అనుకున్నాడు. దాన్ని స్మరిస్తూ కూర్చున్నాడు తద్వారా తన మనో బలాన్ని పెంచుకున్నాడు. బుద్ధి బలం పెరిగింది. జ్ఞానం వికసించింది. మనోధైర్యం పెరిగింది. శరీరం ధారుఢ్యంగా నిర్మాణమయింది అనుకున్నాడు. అప్పుడు తప అనేటు వంటిది తపస్సు అని. విద్యతో, జ్ఞానంతో, విజ్ఞానంతో తన శరీరాన్నంతా దాన్ని అనుదించి చేస్తే దానిపేరు తపస్సు అప్పుడు దాని పేరు తపః క్రియతాం. తపః తద్వారా ఆ శక్తిని సహజంగా వాడు సాధించుకోవడానికి అవకాశం ఉంది. ఈ సహజంగా నాలో ఈ శక్తి ఎక్కడి నుండి వచ్చింది. ఈ ధ్వని ఎక్కడి నుండి వస్తున్నది. అర్థమేమి కనబడదు! ఎలా ఈ ధ్వని వస్తోంది అనేటువంటి దానిపైన మళ్ళీ సంశోధన చేసాడు. ఆ ఋషి తనకు ఎలా వచ్చిందో (మూలాధారాల తద్వారా ఆ వేదం ఆధారంతో అప్పుడు దానికి 'ఐం' అనే బీజం 'ఐం' అనేటువంటి ఒక ధ్వని విన్నాడు' ఆయన. ఇది శక్తి, అప్పుడు ప్రాదుర్భావం అయింది. దానికో రూపం కలిగింది. ఆ రూపం, ఆ తేజస్సు ఆ ఆకృతి చూసిన ఆ మానవుడు శక్తి అని పేరు పెట్టాడు. అదొక మహత్తరమయిన శక్తి. ఏది ఆ శక్తి అనగా అదే వేదశక్తి అదే ఈ అన్ని పనులు చేస్తుంది. ఆ శక్తితో అన్నీగూడా అవగాహన చేసుకుని అసలు మూల కారణం ఇదే శక్తి అని నిశ్చయించుకున్నాడు. అప్పుడు వాడు మళ్ళీ సంశోధించాడు. నియంత్రణ చేస్తూ పోవాలంటే దీనికి కొన్ని ప్రక్రియలు అవసరం కదా అని మళ్ళీ ఆ శక్తితో ప్రశ్నించాడు. అప్పుడు అది దాని యొక్క ప్రక్రియ సాధన విషయాన్ని వివరించి చెప్పాడు అప్పుడు మానవుడు... అనగా మొట్ట మొదటి మానవుడు దాన్ని ఆ శక్తితో బోధించినటువంటి విషయాన్ని తాను సంపూర్తిగా అవగాహన చేసుకొని దాన్ని ఇతిమిద్ధంగా ఒక నియంత్రత్వం అయినటువంటి ఒక ఆకృతిని నిర్మించాడు. అనగా ఈ ప్రకారంగా, ఇలా నియమాలు చేసినటువంటివే. దానిపేరు నియమములు. మానవ జీవన సహజము యొక్క నియమములు అని పరిగణించ బడింది. ఆ నియమాన్ని వాడు సాధించాడు. స్వయంగా తాను చేసి చూసాడు. అనుభవించాడు. అనుభవించిన తరువాత దాని రూప కల్పన ద్వారా ప్రకృతికి దానమివ్వాలనుకున్నాడు. అందులో ఏముంది? అంటే "పిచిరిక". పిచిరిక అంటే మానవుని కంటి చూపుకు కూడా కనబడని ప్రాణిని పిచిరిక అని అంటారు అటువంటి ప్రాణి మానవుని శక్తికి ఉపయోగపడేలా దాని చేసాడు. ఇది ఋషి యొక్క ప్రయాస.

ఓం శ్రీభైం నమః